1.	పశువు	రూ. 4-00
2.	ఒంటె	రూ. 2-00
3.	గాడిద	రూ. 1-00
4.	పంది	రూ. 1-00
5.	మేక	రూ. 1-00
6.	కుక్క	రూ. 1-00

ఎ. రాంచందర్
సెక్రెటరి
సంగారెడ్డి మునిసిపాలిటి.

సంగారెడ్డి మునిసిపాలిటి

ప్రకటన

విషయము:- వృత్తి పన్ను సంగారెడ్డి మునిసిపాలిటి హద్దులలో విధించుట ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటి చట్టము విభాగము "88" ప్రకారము విధించు-ప్రకటన.

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటి చట్టము 1965, విభాగము 81 ని పురస్కరించుకొని, వృత్తి పన్ను విధించుటకై ఉద్దేశము తెలుపుచు "ఆంధ్రభూమి" దిన పత్రికలో 18-2-1966 రోజున నోటీసు జారీచేయనైనది. దానిపైన అభ్యంతరములు తెలుపుటకు ఒక మాసము గడువు ఇవ్వనైనది. అటి కాల వ్యవధిలో ఎట్టి అభ్యంతరములు అందలేదు. తదుపరి మునిసిపల్ కౌన్సిల్ సంగారెడ్డి ఈ దిగువ సూచించబడిన రేట్ల ప్రకారము 1-4-1966 తేది నుండి విధించుటకు నిర్ణయించినది.

క్రమసంఖ్య	సంవత్సరపు ఆదాయము తరగతులు	సంవత్సరపు పన్ను
1.	రూ. 30,000 లక్షంపై ఎక్కువ	రూ. 250/-
2.	రూ 26 000 లక్షంపై ఎక్కువ రూ. 30 000 లక్షంపై మించకుండ	రూ 220/-
3.	రూ. 24,000 ,, 26 000 ,,	200/-
4.	22,000 ,, 24 000 ,,	170/-
5.	20 000 ,, 22,000 ,,	160/-
6.	18 000 ,, 20 000 ,,	150/-
7.	16 000 ,, 18 000 ,,	140/-
8.	14,000 ,, 16 000 ,,	130/-
9.	12,000 ,, 14 000 ,,	100/-
10.	9 600 ,, 12 000 ,,	70/-
11.	7 200 ,, 9 600 ,,	50/-
12.	6,000 ,, 7 200 ,,	30/-
13.	3 600 ,, 6 000 ,,	16/-
14.	2 400 ,, 3 600 ,,	8/-
15.	1,200 ,, 2 400 ,,	4/-

ఎ. రాంచందర్
సెక్రెటరి
సంగారెడ్డి మునిసిపాలిటి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్: ప్రాజక్టుల విభాగం

టెండరు నోటీసు నెం. టిపి/22/66

శ్రీశైలం ప్రాజెక్టుకు దిగువ తెలిపిన వాటిని సప్లయి చేయుటకు అవసరమైన షరతుల వివరాలన్నిటితో డూప్లికేటులో సీలు చేసిన టెండర్లను దిగువ సంతకం చేసిన వారు తీసుకుంటారు

1. హెవీ కెపాసిటి పవర్ కేబుల్స్, వీలైతే కాగిది.
2. వివిధ సైజులలో హోలోకోర్ లేక ఆల్ కోర్డ్ సైజులు.
3. 100 పి.ఎస్.ఐ. ఒత్తిడికి తట్టుకోగల 10" అపై సైజు ఆర్మర్డ్ కెలివరి హోజెస్.

టెండర్లన్ని 16-6-66 తేదీన మధ్యాహ్నం 2 గంటల వరకు తీసుకోబడి అదే రోజున 3 గంటలకు ఆ సమయంలో హాజరుగావుండే టెండరర్ల సమక్షంలో తెరువబడును. టెండరు డాక్యుమెంట్ల మొత్తం ఖరీదు రు. 5-10 (ఐదు రూపాయల పదిపైసలు మాత్రమే) (అమ్మకం పన్నుతో సహా) టెండరు ఫారాలను, షరతులను, స్పెసిఫికేషన్లు, డ్రాయింగులు మొదలైన వాటన్నిటినీ దిగువ సంతకం చేసిన వారి నుంచి టెండరు డాక్యుమెంట్ల ఖరీదును చెల్లించి 16-5-66 మొదలు 26-5-66 తేదీ వరకు కార్యాలయం పనిచేసే రోజులలో పొందవచ్చును. వాపసు చేయబడని టెండరుఫారాల ఖరీదును ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ వర్క్‌షాప్స్ అండ్ స్టోర్స్ డివిజన్ శ్రీశైలం ప్రాజక్టు శ్రీశైలం, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్ పేరు మీద మార్కాపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో చెల్లుబడయ్యే టట్లు బ్యాంకు డ్రాఫ్టు రూపంలోగాని లేక కార్యాలయంలోని ప్రభుత్వ ట్రెజరీ లేక సబ్ ట్రెజరీలో అదే పేరు మీద "పి.డబ్ల్యు. కెమికల్స్-III-అదర్ కెమికల్స్" కాతాకు జమచేసి గాని రశీదును పొందితే ఆ డ్రాఫ్టును లేక రసీదును దరఖాస్తుకు జతచేసి పంపాలి. వీటితో కూడా దరఖాస్తులన్నిటిని సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజక్టు శ్రీశైలం ప్రాజక్ట్ కాలనీ, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పంపాలి.

టెండరు డాక్యుమెంట్లను ఇవ్వడానికి దరఖాస్తులు 26-5-66 తర్వాత తీసుకోబడవు. పోస్టల్ ఆర్డర్లు మనియార్డర్లు టెండరు డాక్యుమెంట్ల గురించి తీసుకోబడవు.

వి. సంజీవరావు
సూపరింటెండింగ్ ఇంజనీర్
పి.డబ్ల్యు.డి మెకానికల్ సర్కిల్
శ్రీశైలం ప్రాజక్ట్, కర్నూలుజిల్లా

వాణిజ్యభూమి

బొంబాయి స్టాక్‌మార్కెట్‌లో పెక్కుకంపెనీల షేర్ల ధర తగ్గుదల

బొంబాయి మే 17

నేడు బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందకొడిధోరణిలో సాగింది. స్టీల్స్‌లో కాతాఆస్తిపరి 150-75కు ఇండియన్ లరన్స్ 27-25కు తగ్గాయి. టెక్స్‌టైల్స్‌లో సెంచరిమిల్స్ వాటాలధర రెండు పాయింట్లుతగ్గి 283-00 వద్ద స్టాండర్డ్‌మిల్స్ వాటాల ధర 2-50 తగ్గి 402-00 వద్ద ముగిసాయి.

మిశ్రమశాఖలలో కేమ్‌పల్ రేయాన్స్ 4-00 తగ్గి 449-50 వద్ద కాతా ఇంజనీరింగ్స్ 8-00 తగ్గి 241-75 వద్ద ఇండియన్ డైస్టఫ్ 2-00 తగ్గి 207-00 వద్ద వోల్టాస్ 1-00 తగ్గి 225-50 వద్ద బిలాపూర్ సుగర్ 1-00 తగ్గి 174-00 వద్ద ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 2-00తగ్గి 268-00 వద్ద ముగియగా అసోసియేటెడ్ సిమెంట్స్ వాటాల ధర 147-50 కి హిందుస్తాన్ మోటార్స్ 17.448, ప్రిమియర్ ఆటోమొబైల్స్ 88-28 కి, సిడియాస్టీమ్ 12-64 కి, కాతాకెమికల్ 19-80కి తగ్గాయి.

సెక్యూరిటీలలో 8శాతం(1979-75) రుణం 85-10కి పెరగగా 3 శాతం (1986) 54-60కి తగ్గింది.

ఈ నెల 20వ తేదీన సూర్యగ్రహణం సందర్భంగా అరోజున జరగవలసిన సెటిల్‌మెంట్స్ 19వ తేదీనాడే జరుగుతాయి. ఆ రోజున స్టాక్ మార్కెట్ మధ్యాహ్నం 1-30 గంటల వరకు తెరవబడి ఉంటుంది. 20వ తేదీ నాడు స్టాక్ ఎక్స్ఛేంజి మూసి ఉంటుంది అందు చేత శనివారం నాడు (21వ తేదీ) వ్యాపారం నిమిత్తం స్టాక్ ఎక్స్ఛేంజి తెరవబడి ఉంటుంది.

ప్రతి మార్కెట్

బొంబాయి మే 17

బొంబాయి ప్రతి కాయిదా మార్కెట్‌లో నేడు 8 వేల బేళ్ళ వ్యాపారం జరిగి ధోరణి నిదానంగా ఉంది

ఇ.సి.సి. విదర్భ ఎమ్. పి. వీరేకార్ (ఆగస్టు) ప్రారంభ ధర 906-25 గరిష్ట ధర 906-50 కనిష్ట ధర 904-25 ముగింపు ధర 904-25 (మే) ముగింపు ధర 899-00.

నూనెగింజల మార్కెట్లు

బొంబాయి, మే 17

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో వ్యాపారం చాలాతక్కువగా జరిగి ధరలు స్వల్పంగాపెరిగాయి

ఆముదాలు (జూన్) ప్రారంభ ధర 116-60; ముగింపుధర 116-87 (సెప్టెంబరు) ముగింపుధర 121-50.

వేరుసెనగనూనె రెడీ 106.00

వేరుసెనగ నూనె రెడీ 46.60 అవిసెలు (జూన్) 141-50; అవిసెలు (సెప్టెంబరు) 147-00.

హైదరాబాదు, మే 17

రెడీధరలు:- ఆముదాలు 147-00; ఆముదం 88 60; వేరుసెనగ 177-00; వేరుసెనగనూనె 46-50 వేరుసెనగ కేకు 89-50.

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్ మే 17

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం నేడు మందకొడి ధోరణిలో పాలి నేరాలు ఏమీ జరగలేదు.

ముగింపుధరలు (మే 17)

అన్నిరకా వాటాల జాబితా:-

టెక్‌స్టయిల్స్:- ఆజమ్ జాహి 42-00, డి సి ఆర్ 72-50, ఎమ్.ఎస్.కె 1-87, సిరిసిల్క్ 5-26, ఉస్మాన్ షాహి 81-50, సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 10-00, వెస్టర్న్ టెక్‌స్టయిల్స్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 7-50 ఆంధ్రాకాటన్ 76-00.

పేపర్స్:- సిర్పూర్ పేపర్స్ 11-93.

సుగర్స్:- నిజామ్‌సుగర్ 93-00.

కెమికల్స్:- కెమికల్స్ అండ్ డ్రగ్స్ 15-00, కెమికల్ లైజర్స్ 6-75. బయోకెమికల్ డిసంఫెక్టిక్ 4-40. కోరమాండల్ లైజర్స్ 10-12 హిందుస్తాన్ పాలిమర్స్ 100-00. హిందుస్తాన్ పాలిమర్స్ కొంతభాగం చెల్లించినది 50-00.

మిశ్రమజాబితా:- సిగరేట్ కాలకస్ 8-40. వజీర్ సుల్తాన్ 88-00, తుంగభద్రా ఇండస్ట్రీస్ 11-12, రోలర్ బేరింగ్ 5-75. ఆస్బెస్టాస్ సిమెంట్ 58-00, రోటరీస్ 12-00 వన్యం సిమెంట్స్ 92-, ఇండియన్ టెడోకేటర్స్ 100-00. ఇండియన్ టెలిఫోటర్స్ కొంతభాగం చెల్లించినది 50-00, ఆఫీస్ లిమిటెడ్ 45-00,

ఇంజనీరింగ్:- అల్విన్ మెటల్స్ 11-00 కన్‌స్టక్షన్ 12-00 కన్‌స్టక్షన్ కొంతభాగం చెల్లించినది 7-50 మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రపౌండ్రి 10-00.

గవర్నమెంటు సెక్యూరిటీ- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 (1976) 88-00. 4 1/2 శాతం(1974 88-00. 4 1/4 శాతం(1970 88-00 (1972) 88-00 4 శాతం (1967) 94-00, (1968) 94-00. 1969 92-00, (1971 86-00. 4 1/4 శాతం (1977) 93-00.

హైదరాబాదు స్టేటురుణాలు:- 4 శాతం (1967) 97-00 (1968 97-00 డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:- నిజాంసుగర్ 5 శాతం 18-75, నిజాం 4 శాతం 15-00 సిర్పూర్ పేపర్ 6 శాతం 76-62 సిరిసిల్క్ 6 శాతం 135-00. వజీర్ సుల్తాన్ 7 శాతం 42-00, వన్యం సిమెంట్ 9 8 శాతం 93-55 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9 8 శాతం 100-00, సూర్యలక్ష్మి వాటన్ 9-5 శాతం 100-00. ఆంధ్రాఫౌండ్రి 9-5 శాతం 100-00. విజయాస్పిన్నింగ్ 9-5 శాతం 100-00. ఆంధ్రా కాటన్ 9 5 శాతం 75 - 00

రైల్వేలు:- ఎన్. ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎన్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

యూనిట్ రేటు

బొంబాయి మే 17

రేపటిరోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు.

అమ్మకపు రేటు 10-60.

తిరిగి కొనుగోలు రేటు 10-10.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు మే 17

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో మందకొడి ధోరణి నేడుకూడా కొనసాగింది. కన్సాలిడేటెడ్ కాఫీ, దక్కన్ సుగర్స్ వాటాలలో స్వల్పంగా రేటాలు జరిగి వాటి ధర తగ్గింది.

ముగింపు ధరలు (మే 17)

కాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 6-98. బ్లూమౌంటెన్స్ 2-10. కొచ్చిన్ మలబార్స్ 7-00. కన్సాలిడేటెడ్ కాఫీ 83-50 పొగాకు లాంగ్‌ఫిల్లర్ 8-51 పెరియార్ కరమలై 4-63 లక్ష్మి 107-00 మదుర 31-00 సౌత్‌ఇండియాపిస్టోల్ 118-00 తిరువాన్కూరు రేయాన్స్ 16-85 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-55 అశోక్ లీల్యాండ్ 6-85. బాల్మియా సిమెంట్స్ 12-85. ఇండియాసిమెంట్స్ 4-96. మెట్టూరు కెమికల్ 11-40

నగదుజాబితా: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1986) 98-00 4 1/2శాతం (1986) 99-90. మద్రాసు ప్రభుత్వ రుణాలు 41/4 శాతం (1970) 92-75, 4 1/4శాతం 1972 88-25 4 1/2 శాతం (1974 86-00.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 141-00; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 180-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 28-97.

సుగర్స్:- ఆంధ్రా 9-78. కాసేకి 87-00. ఇ.ఐ.డి 81-60 కె. సి. పి. 22-25. మైసూరు 11-15.

రబ్బర్స్:- కైలాస్ 4-20. మలంకరా 18-87. రాజగిరి 27-75 వైకుంఠం 82-60.

టీ:- దేవషోలా 28-10 హైలెబూరియా 13-25 హైల్యాండ్ 16-86 కాన్‌సుళ్ 24-75 పీర్ మేడ్ 26-00. పార్క్‌సైడ్ 28-18.

యు సైడ్ టీ లగి 21-00

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 28-12 రాజేంద్ర 11-75

టెక్‌స్టయిల్స్:- కెంగుటూరు వులెన్స్ 245-00 బకింగ్‌హామ్స్ 245-00 కోయంబత్తూరు కాటన్ 145-00 కోయంబత్తూరుపయోనీర్ 175-00. ధనలక్ష్మి 172-00, మెట్టూరు 166.00 ప్రిమియర్ 248-00 రాజలక్ష్మి 77-25 వసంత 188-50 కెంకటేశ 184-00

సిమెంట్స్ - ఇండియా 11-87.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-25. తిరువాన్కూరు కెమికల్స్ 18-50.

ట్రాన్స్‌పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 185-00.

మిశ్రమ జాబితా:- విస్సా 278-80 కార్బొరండమ్ 165-20 మద్రాస్ రబ్బర్ 8-77 ప్యారీస్ షుగర్ 288-25. క్యాలికో ఇండియా 116-50 టెక్స్‌టూల్స్ 95-00 యునైటెడ్, వెస్టర్న్ 22-50. వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 182-00.

బొంబాయిమార్కెట్

మంగళవారం, 17-5-1966

కెండి రెడి	841-00
లవంగాలు	440-00
పుదీన	93-00
పాదరసం	760-00
కర్పూరం	25-00
మిరియాలు	202-00
కొబ్బరి నూనె	46-50

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	106 00
నిజాం	107-00
కోరమాండల్ రెడి	111-00
అవిసె చిన్నవి	81-00
అవిసె పెద్దవి రెడి	86-00
అవిసెనూనె రెడి	89 50
ఆముదాలు (మద్రాసు)	82 25
ఆముదాలు పెద్దవి	81 54
వేరుసెనగ నూనె	46 60
ఆముదం (మొదటి)	88 25
ఆముదం (రెండవ)	80-75

నగరంలో టాక్సి డ్రైవర్ల అక్రమాలను అరికట్టడానికి చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 17

మీటర్ ప్రకారం చార్జీలు పుచ్చుకోనడానికి నిరాకరించే టాక్సీ డ్రైవర్లను లైసెన్సులులేని టాక్సీలను అదుపులో పెట్టడానికి గైకొన్న చర్యల ఫలితంగా టాక్సీ డ్రైవర్లలో కొంతవరకు క్రమశిక్షణ ఏర్పడిందని పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ అమీరుల్లాబేగ్ నేడు చెప్పారు.

ఐతే టాక్సీ డ్రైవర్లను పూర్తిగా అదుపులోకి కొనివచ్చి నిబంధనలకు వారు కట్టుబడి ఉండే విధంగా చేయడానికి ఇంకా చాలా కృషి జరగవలసి ఉన్నదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గత కొద్ది రోజులలో 50 మంది టాక్సీ డ్రైవర్లపై ప్రాసిక్యూషన్లు దాఖలు చేసారని అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు.

మజ్లిస్ ముషావరత్ ప్రతినిధి వర్గం 20న నగరానికి రాక

హైదరాబాద్ మే 17

డాక్టర్ సయ్యద్ మహమూద్ అధ్యక్షతన 1964 ఆగస్టులో లక్నోలో జరిగిన అఖిలభారత ముస్లిం ప్రముఖుల సమావేశం పక్షాన హాజరైన అఖిలభారత ముస్లిం సంస్థల నాయకులు తదితర ముస్లిం ప్రముఖులు నాటి దేశపరిస్థితులను దేశంలోని ముస్లిములు ఎదుర్కొంటున్న సమస్యలను సాకల్యంగా పరిశీలించి ముస్లిముల ప్రగతికి జాతి సంక్షేమానికి కృషి చేయడానికి అఖిలభారత ముస్లిం మజ్లిస్ ముషావరత్ పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేయనిశ్చయించారు ఈ సంస్థ కొన్ని పవిత్ర లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ఒక సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించింది ఆ లక్ష్యాలు యివి.

భారతదేశ ముస్లిములతో ఐక్యతను పెంపొందించి తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుటముస్లిం మేతర ఆధిక సంఖ్యాకుల యందలి భావి ప్రియులతో కలసి దేశ శ్రేయస్సుకు, శాశ్వత శాంతి స్థాపనకు దోహదమిచ్చే ప్రయత్నములు దేశ ప్రజలతో అన్యోన్య సేవను, పరిపాలనను పెంపొందించుట

శాశ్వత శాంతి స్థాపనతో ప్రభుత్వము పెంగల బాధ్యతలను తెలియజెప్పి తన్మూలంద్వారా సమైక్య కృషితో ప్రభుత్వముతో సహకరించుట.

ఈ లక్ష్యాలను సాధించడానికి దేశపు ప్రయత్నాలకు దేశంలో శాంతిసౌభాగ్యాలను, దేశప్రజల్లో ప్రేమానురాగాలను పెంపొందించడానికి దోహదకారి కాగల పని మజ్లిస్ గాడ్గా నమ్ముతున్నది

అఖిలభారత ముస్లిం మజ్లిస్ ముషావరత్ ప్రతినిధివర్గం సభ్యులు లోక్ సభ్యులు, విదేశాంగ మాజీ స్టేట్ మంత్రి డాక్టర్ సయ్యద్ మెహమ్మద్ నాయకత్వాన దేశములోని వివిధ రాష్ట్రాల్లో పర్యటనజరుపుతూ రాష్ట్రానికి వస్తున్నారు. ప్రముఖముస్లిం, ముస్లిమేతర నాయకులతో కూడిన యీ ప్రతినిధివర్గం ఈ నెల 20వ తేదీన ఉదయము 8 గంటలకు హైదరాబాదుకు వస్తారు. ప్రతినిధివర్గం సభ్యులు ప్రతిభావంతులతో ఇష్టాగోష్ఠి సలిపి, లేడీ హైదరీ క్లబ్‌లో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. వారు స్థానీయ హిందూముస్లిం నాయకులతోను ఆంధ్రప్రదేశ్ గవర్నరు, మరియు మంత్రులతోను దేశ పరిస్థితులను గురించి చర్చలు జరుపుతారు ప్రతినిధివర్గం సభ్యులు మూడు రోజులపాటు హైదరాబాదులో మకాం చేసి తద్వారా రాష్ట్రంలోని నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్, వరంగల్ విజయవాడ పాంతాలను సందర్శిస్తారు. మజీస్ ముషావరత్ ప్రతినిధివర్గ సభ్యులకు ఘనస్వాగతం ఇవ్వవలసిందని వారి గౌరవార్థం ఏర్పాటయ్యే బహిరంగ సభలకు హాజరుకావాలని దని ముస్లిం మజ్లిస్ ముషావరత్ ఆహ్వాన సంఘ కార్యదర్శి మీర్ జాహేర్ అలీఖాన్ నగర పౌరులకు రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ముస్లిం ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నర్సీపట్నంలో అగ్ని ప్రమాదంవల్ల 1200 ఇళ్లు దగ్ధం

హైదరాబాద్ మే 17 (యు యన్ ఐ)

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం పాత బజారులో గత శనివారం నాడు అగ్ని ప్రమాదంవల్ల 1 200 ఇళ్ళు పనికిరాకుండా ప్రతీ అయినాయి.

ఈ అగ్ని ప్రమాదంలో సమమైన ఆస్తిపాలువ లక్షా పాతిక వేల రూపాయలు ఉంటు దని అంచనా.

అన్నిరకాల ఉక్కుపై కంట్రోళ్లు రద్దుకు కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ మే 17 (పిటిఐ)

అన్నిరకాల ఉక్కు ధరలు మరియు పంపిణీపై చట్టబద్ధంగావిధించిన కంట్రోల్స్ రద్దుచేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్ కె హెగ్డే నాయకత్వాన కమిటి సిఫార్సు చేసింది

క్రమబద్ధమైన రీతిలో కంట్రోళ్ళు తొలగింపు కాని రక్షణతో కంట్రోళ్లు కొనసాగిస్తూ పద్ధతులలో దేనితో ఒక దానిని అనుసరించవచ్చునని ఆకమిటి సూచించింది.

ఆ నివేదికను నేడు పార్లమెంటుకు సమర్పించారు.

ప్రస్తుత పద్ధతిలోని అరుదైన వస్తువుల ధోరణులను నివారించడానికి కంట్రోళ్ళను మరింత సడలించవలసిన సమయం ఆసన్నమైనదని నివేదిక తొలిభాగంలో ఆ కమిటీ తన అభిప్రాయం ప్రకటించింది

1967-68వ ఆర్థికసంవత్సరాలకు నూతన పద్ధతిని అమలుపరచవచ్చని ఆకమిటి సూచించింది. మలభంగా లభ్యంకాని రకాల ఉక్కును సరఫరా చేయడంలో ప్రస్తుత పద్ధతులు దీర్ఘకాలంలో పెక్కింటిని తొలగించే మార్గాలను ఈ నివేదికలో సూచించారు. ఈ కార్యక్రమ నిర్వాహణలో రాష్ట్రాలకు ప్రముఖపాత్రను అప్పగించారు కొత్త పద్ధతివల్ల, సరఫరాలో జాప్యంతగ్గుతుంది

ఈ సిఫార్సులపై త్వరలో కేంద్రప్రభుత్వం నిర్ణయం గైకొనవచ్చునట్టు తెలుస్తున్నది.

బషీర్‌బాగ్ కళాశాలలో అభ్యర్థులఎన్నికవిధానంపట్ల నిరసనగా నిరాహారదీక్ష

హైదరాబాద్, మే 16

బషీర్ బాగ్‌లోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలో, స్వల్పకాలిక బి. ఇడి శిక్షణకు అభ్యర్థుల ఎన్నికలోని అవక తవకలను సరిదిద్దకపోయిన పక్షంలో జూన్ ఒకటవ తేదీనుండి రాష్ట్ర అసెంబ్లీ ముందు నిరవధికంగా నిరాహార దీక్ష వహించగలనని ఆనగాడు జాబూజాలోని పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ.డి. రాజమౌళి నేడొక పత్రికా ప్రకటన ద్వారా తెలియచేసారు.

రెజిమెంటల్ బజార్ యూత్ లీగు ఎన్నికలు

సికిందరాబాద్, మే 17

రెజిమెంటల్ బజారు ప్రాంతంలోని యువకులు ఈ నెల 14న శ్రీ కె. వెంకటరెడ్డి అధ్యక్షతన స్థానిక యూత్ లీగుకు జరిపిన ఎన్నికలలో సంస్థ నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీ యం. ఆనంద్ రాజ్ బి. కె పాల్ కార్యదర్శి శ్రీ యం. డి జాయన్ సంయుక్త కార్యదర్శి శ్రీ డి ఫిలిప్స్ ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రీ అగస్టిన్ జోసెఫ్ కోశాధికారి శ్రీ అలెగ్జాండర్ కార్యనిర్వాహక సభ్యులు:- శ్రీయుతులు ఆర్. హెచ్ పలియన్ డి సికేందర్ విన్సెంట్ జోసెఫ్ హెన్రీ ఎస్ భాగేశ్వరరావు జాన్ విన్సెంట్ ఎ. పుష్పనాథన్, అల్బెర్ట్ జోసెఫ్. బి మోసెస్ సమావేశంలో హైదరాబాద్ నగర ఎల్ డి వై. కార్యదర్శి శ్రీ కె ప్రకాష్ రెడ్డి యువజన సంస్థలజ్ఞాలు ఆశయాలను వివరించారు.

సెంట్ ప్రకటనలో కాశ్మీర్ ప్రస్తావన

న్యూఢిల్లీ మే 17 (పిటిఐ)

భారత దేశంలో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్‌ను సెంటో కూటమి సంప్రకటనలో ప్రస్తావించి పవేలేదని విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు ఆ ప్రస్తావనను సెంటోలోని పాకిస్తాన్‌యేతర రాజ్యాల దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని శ్రీ స్వరణ్ సింగ్ హామీ ఇచ్చారు.

సెంటోలో పాకిస్తాన్ కాక టర్కీ, ఇరాన్ దేశాలు ఉన్నాయి ప్రాంతీయేతర సభ్యులుగా అమెరికా బ్రిటన్‌లు కూడా దానితో ప్రాతినిధ్యం ఉన్నది.

చింతలపూడిలో అగ్ని ప్రమాదం

చింతలపూడి మే 17

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడిలో యీ నెల 12వ తేదీ అగ్ని ప్రమాదం సంభవించిన సుమారు 60 ఇళ్ళు దగ్ధమైపోయి సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టమైనట్టు అంచనా వేశారు. నిర్వాసితులకు స్థానిక సంఘ కార్యకర్తలు సహాయం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో క్రాగరకానికి కారణాలేవీ లభించ లేదని స్థితిలో ప్రజలు కాపరదు చున్నారు నీటి కొరతవల్ల సహాయంలో మంటలను అదుపులోనికి తీసుకురాలేక పోయారు.

అమ్మకమునకు

నిజాంషాహిరోడ్ హైదరాబాద్‌లో అక్కడికి కొన్ని గజాల దూరంలో పోచమ్మ గుడి దగ్గిర, రోడ్డు ప్రక్కన 500 చ.గ. స్థలంలో మంచి వ్యాపార కేంద్రంలో నిర్మించబడిన 5-8-1056 నెంబరు పక్కా భవనం అమ్మకానికి గలదు. బోర్డింగు, లాడ్జింగుగా ఉపయోగ మవుతుంది. ప్రస్తుతం రు. 500- వస్తోంది. ఖాళీ భవనం స్వాధీనపర్చబడును. స్వంతదారుని అదే చిరునామాలో కావలసిన సంప్రదించవచ్చును.

(KPC)

కనబడుట లేదు

కాగుడు. తండ్రి పేరు నరహరి. 18 సంవత్సరాల వయస్సు. గోధుమ రంగుకాయ గుండ్రని ముఖం చివరి పారి నీలం. నల్లుపు నిక్కరు, తెల్లచొక్కా ధరించాడు. నుదుటిమీద మచ్చవుంది. మరాఠీభాష ఒక్కటే వస్తుంది. ఈ కుర్రవాడు ఏప్రిల్ 26 తేదీనుంచి ఇంటికడుకలేదు సమాచారం తెలిసినవారు ఉచిత రీతిని సత్కరిచబడుదురు.

బాలాజీ కిరాణాస్టోర్
12-10-88/9 సీతాఫల్ మండి
ఫోన్ ; 76068

ప్రజలకు వేళను-తెలుపునవి



నూనె ధరల అదుపుదలకై కంట్రోళ్ళు విధించే సూచన

న్యూఢిల్లీ, మే 17 (పి టి ఐ)

వంట నూనె ధరలపై తిరిగి కంట్రోళ్ళు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్ సభలో సూచించారు.

వంట నూనె ధరలు ఇటీవల మరీ అధికంగా పెరిగిపోతున్నదృష్ట్యా తిరిగి కంట్రోళ్ళు ప్రవేశపెట్టే విషయం పరిశీలించాలని. ఇటీవలి కొరత పరిస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో ముఖ్యంగా సీజన్ మధ్యలో యీవిధంగా కంట్రోళ్ళు ప్రవేశపెట్టడం సాధ్యం కాకపోవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

గత సంవత్సర కాలంలోను వంట నూనె ధరలు విపరీతంగా పెరిగిపోతు న్నాయంటూ వచ్చిన అనేక ఫిర్యాదులను పురస్కరించుకొని మంత్రి పేడొక ప్రకటన చేసారు.

అమెరికా అధికారులతో జాన్సన్ సమాలోచనలు

వాషింగ్టన్, మే 16 [రాయిటరు]

సైగాన్‌లోని అమెరికా రాయబారి హెన్రీ లాడ్జితో ప్రెసిడెంట్ జాన్సన్ నేడు చర్చలు జరిపారు. దక్షిణ వియత్నామ్‌లో అంతర్యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదాన్ని గూర్చి కూడా చర్చించినట్టు తెలుస్తున్నది. వియత్నామ్‌లోని పరిణామాలను అమెరికా అధికారులు జాగ్రత్తగా గమనిస్తున్నారు.

న్యూయార్క్ నుండి తిరిగివచ్చిన వెంటనే ప్రెసిడెంట్ జాన్సన్ విదేశాంగ శాఖ కార్యదర్శి రస్క్‌తోను రక్షణ కార్యదర్శి మెక్‌నమారాతోను ఇతరులతోను సమాలోచనలు జరిపారు.

దక్షిణ వియత్నామ్ పరిస్థితిపై వ్యాఖ్యానించడానికి వైట్ హౌస్ ప్రతినిధి నిరాకరించారు.

"ట్రంక్ డయలింగ్" సౌకర్యానికై విజ్ఞప్తి

విజయవాడ టెలిఫోన్ వాడకందార్ల తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, మే 17

విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, మద్రాసు నగరాల మధ్య డైరెక్టు డయల్ పద్ధతిని ప్రవేశపెట్టవలసిందని, కలకత్తా, విజయవాడ పట్టణాల మధ్య డైరెక్టు ట్రంక్ లైన్‌ను పునరుద్ధరించవలసిందని విజయవాడ టెలిఫోన్ వాడకందార్ల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజి సిబ్బందిలో తీడిస్తున్న పొదుపర్యాన్ని మెరుగుపరచడానికై అవసరమైన చర్యలు గైకొనవలసిందని సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సైనికస్థావరాల పొలగింపునకు కొసిగిన్ విజ్ఞప్తి

మాస్కో, మే 16 (ఎ. ఎస్. పి)

విదేశాలలోని సైనిక స్థావరాలను సామ్రాజ్యవాదులు తొలగించుకొనాలని సోవియట్ యూనియన్ ప్రధాని కొసిగిన్ ఆదివారం ఇక్కడ ప్రకటించినట్టు సోవియట్ వార్తా సంస్థ తెలిపింది. ఆయన ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అయుధ పోటీని నిలిపివేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు. వియత్నామ్‌లో అమెరికా దురాక్రమణను నిరోధించడానికి సమిష్టిగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్య వాదవిధానంలో వియత్నామ్ ఒక భాగమని ఆయన అన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో మాస్కో జరిపిన అభివృద్ధులనే అమెరికా ప్రతిఘటించి నేడు అరువుతున్నదని కొసిగిన అన్నారు.

సెప్టెంబర్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక విడుదల

టి. టి. కె. వెల్లడి

తిరుచిరాపల్లి, మే. 17 యు ఎస్ ఐ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక వచ్చే సెప్టెంబరులో జరగబోయే సమావేశాల సమయంలో విడుదల కావచ్చునని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న సాయంత్రం ఇక్కడ విలేకరులతో అన్నారు.

తమిళనాడులో ప్రజాభిప్రాయాన్ని సేకరించే బాధ్యతను శ్రీ కామరాజ్ శ్రీ టి టి కె కు అప్పగించారు.

ఎన్. టి. రామారావు విరాళం

హైదరాబాద్ మే 17

విజయవాడ అగ్నిప్రమాదాలలో నష్టపడినవారి సహాయార్థం ఉదారంగా విరాళాలివ్వవలసినదిగా కృష్ణా జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని మహనీయ నినిమిటుడు శ్రీ ఎన్. టి రామారావు 10 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.

రోగులకు ఉచిత వైద్య పరీక్ష సౌకర్యం

ప్రతి ఆదివారం కల్పించడానికి ఆయుర్వేద అకాడమీ నిర్ణయం

హైదరాబాద్, మే 17

వ్యాపారరీత్యా పోటీ పరీక్షలు వచ్చే జూలై 1వ తేదీ నుండి నిర్వహించడానికి అఖిలభారత స్థాయిలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులను సన్మానించడానికి ఆయుర్వేద అకాడమీ కార్యవర్గం ఈ నెల 8వ జరిగిన సమావేశంలో నిశ్చయించింది. వ్యాపార రచన పోటీ పరీక్షలకు సంబంధించిన నియమ నిబంధనలను సమావేశం ఆమోదించింది.

సమావేశానికి వైద్యశ్రీ పరాంకుశ దాస్ అధ్యక్షత వహించారు.

న్యూఢిల్లీలోని అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠం ఏర్పాటు చేసిన కొత్త కోర్సును వచ్చే జూలై 1వ తేదీ నుండి మురళీధర్ బాగ్‌లోని శ్రీ బాగార్జున ఆయుర్వేద విద్యాపీఠంలో ప్రారంభించడానికి ఆయుర్వేద అకాడమీ కార్యవర్గం నిశ్చయించింది. ప్రతి ఆదివారం పగలు 9–11 గంటల మధ్య మురళీధర్ బాగ్‌లో రోగులకు ఉచిత వైద్య పరీక్ష, వైద్య సలహాలు సౌకర్యం కల్పించడానికి ప్రతి వెలా ఆరు ఆదివారం పాయంత్రం వైద్య గోష్ఠి నిర్వహించడానికి సమావేశం నిర్ణయం గైకొన్నది.

బంగారం కంట్రోలు తొలగింపు మంచిది కాదని టి.టి.కె. వ్యాఖ్య

తిరుచిరాపల్లి, మే 17 [పి టి ఐ]

బంగారం కంట్రోలు నిబంధనల ఉపసంహరణవల్ల బంగారం దొంగరవాణా పెరగగలదని. విదేశీ మారక ద్రవ్యం పరిస్థితి క్లిష్టతరం కాగలదనీ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న ఇక్కడి వ్యాఖ్యానించారు.

శ్రీ కృష్ణమాచారి మద్రాసు నుండి విమానంలో ఇక్కడికి వచ్చారు ఆయన యువజన కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడారు.

రాజస్థాన్ గవర్నర్‌పై హక్కుల తీర్మానం

స్పీకరుకు సలహాలు ఇవ్వడానికి కమిటీ నియామకం

జైపూర్, మే 17 (యుఎస్ ఐ)

గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్‌పై హక్కుల తీర్మానం గురించి తనకు సలహాలు ఇవ్వడానికి గాను పదిమంది సభ్యులతో స్పీకర్ శ్రీ రామనివాస్ ఒక హక్కుల సంఘాన్ని నియమించారు.

ఈ తీర్మానాన్ని మిశ్రిపాద కమ్యూనిస్టు సభ్యులు ఇద్దరు కొందరు ఎస్ ఎస్ పి సభ్యులు ప్రతిపాదించారు.

ఈ కమిటీకి డిప్యూటి స్పీకర్ శ్రీ హీరాలాల్ సింగ్ అధ్యక్షుడు.

సైగాన్‌కు అదనపు దళాల తరలింపు

సైగాన్, మే 17 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్ రాజధాని నగరాన్ని రక్షించడానికై మెకాంగ్ డెల్టా ప్రాంతంనుండి ఒక సైనిక పటాలాన్ని సైగాన్‌కు తరలించినట్టు రక్షణమంత్రిత్వశాఖ ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

సైగాన్ ప్రతినిధి తన ప్రకటనను గూర్చి వివరించలేదు. వియత్నామ్‌లోని రాజకీయ అనిశ్చిత పరిస్థితిని ఆధారంగా చేసి వియత్నాంగ్ దళాలు గత కొద్ది అనేక పార్టు ఆకస్మిక దాడులు జరపడం వల్ల యీ చర్య గైకొన్నారని పరిశీలకులు అంటున్నారు.

గతరాత్రి వియత్కాంగ్ దాడులలో ఇద్దరు పోలీసులుమరణించారు తొమ్మిదిమంది గాయపడ్డారు. వియత్కాంగ్ దళాలు దేశంలోని పరిస్థితిని అదనుగా తీసుకొని పోలీసులపై దాడి జరిపారని పోలీస్ ప్రతినిధి చెప్పారు.

దానాంగ్‌లో పోరాటం

ప్రభుత్వ దళాలకు- తిరుగుబాటు దళాలకు మధ్య దానాంగ్ పట్టణంలో తిరిగి పోరాటం ప్రారంభమైనది.

నిన్నరోజంతా ఎట్టిపోరాటం జరగలేదు. ఐతే నేటి ఉదయం ఇరువర్గాల మధ్యతిరిగికాల్పులు ప్రారంభమైనాయి

జాన్సన్ ప్రకటన

దక్షిణ వియత్నామ్‌లో రాజ్యాంగ సమ్మతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే అమెరికా లక్ష్యమని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటించారు

వియత్నామ్‌లోని కాజా పరిణామాలపై విలేకరులతో సంప్రదింపులు జరిపిన అనంతరం జాన్సన్ నిన్న రాత్రి ఒక ప్రకటన చేసారు. దక్షిణవియత్నామ్ పరిస్థితి చర్యను జాన్సన్ పరోక్షంగా విమర్శించారు.

వియత్నామ్ కాయకులలో విశేష

సాదిక్‌కు రాష్ట్రపతి, ప్రధాని సందేశాలు

న్యూఢిల్లీ, మే 17 (యు.ఎస్.ఐ)

కాశ్మీరులోని ప్రేబుడు పండుగ నుండి సురక్షితంగా బైటపడినందుకు హర్షం తెలియజేస్తూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌కు రాష్ట్రపతి ఒక సందేశం పంపించారు "మీరు క్షేమంగా ఉండాలని మా ఆశాంక" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ప్రధాని ఇందిరా గాంధీ, హోమ్ మంత్రి నందా కాశ్మీర్ ముఖ్యమంత్రి టెలిఫోన్ చేసి శ్రీ సాదిక్ సమాధానం తప్పించుకున్నందుకు తమ సంతోషాన్ని తెలియజేసారు.

ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ కూడ శ్రీ సాదిక్‌కు ఒక సందేశాన్ని పంపించారు

అమెరికా గూఢచారి సంస్థ కార్యకలాపాలపై రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ మే 16 (పి.టి.ఐ)

అమెరికా గూఢచారిసంస్థ కార్యకలాపాలగురించి న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఇటీవలవెల్లడించిన ఆందోళనకరమైన అంశాలను రాజ్యసభలో నేడు ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వదృష్టికి తెచ్చారు

రాజస్థాన్ ఎఖారిఇనుకపోరాలగురించి పరిశోధనజరిపే నిమిత్తం భారత అమెరికాలు సమిష్టిగా వాతావరణపరిశోధనా సంస్థను వెలకొల్పవలసిన్నదాన్ని గురించి ప్రతిపాదించిన కాల్ అచెన్బర్గ్ తీర్మానంపై అనుబంధ ప్రశ్నలడుగు సభ్యులపై సమాధానాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చారు

అమెరికా గూఢచారి సంస్థ కార్యకలాపాలకు ఆ సంస్థ ఉపయోగపడకుండా చూడడానికి కాగ్రత్తలు గైకొన్నట్టు రక్షణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ పురాణిక్ చెప్పారు.

ఫ్రాన్స్‌లో సమ్మె

పారిస్, మే 17 (రాయిటర్)

ఫ్రెంచి కార్మికులు 190 లక్షల మందిలోను కనీసం పగలుమంది నేడు సార్వత్రిక సమ్మెకు పురస్కరించుకొని కార్యాలయాలకు వెళ్ళలేదు. పారిస్‌లో ప్రజాజీవనం నేడు ఇంచుమించు స్థంభించిపోయినది.

రైళ్ళు, బస్సులు, వార్తా పత్రికలు ట్రాన్స్‌పోర్టు సంస్థలు, విద్యుచ్ఛక్తిపోస్టు రేడియో, టెలివిజన్ కేంద్రాలు పని చేయడంలేదు. ప్రెసిడెంట్ డీగాల్ అధికారంలోకివచ్చిన తరువాత ఇంత పెద్దగా సమ్మె జరగడం ఇదే ప్రథమం.

వేతనాల పెంచివ్వనందుకై మూడు కోటి పాటు పరిశ్రమలతోను, యజమానులతోను పోరాట సల్పిన అవతరణ ఫ్రాన్స్‌లోని మూడు ప్రధానమైన ట్రేడ్ యూనియన్లు నేడు సార్వత్రిక సమ్మె జరపాలని విజ్ఞప్తి చేశాయి.

సుమారు 70 లక్షల మంది కార్మికులు నేటి సమ్మెలో పాల్గొన్నారు. మరి 80 లక్షలమంది నేడు పని నిలిపివేశారు.

వచ్చే ఫిబ్రవరినెల మూడవ వారంలో జనరల్ ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 17 (పిటిఐ)

దేశంలో వచ్చే సాధారణ ఎన్నికలను 1967 ఫిబ్రవరి మూడవవారంలో జరపాలని ఎన్నికల కమిషన్ కార్యాలయం గా నిర్ణయించినది.

ఐతే ఈ కాలం నిర్దిష్టమైన తేదీలు నిర్ణయించలేదు.

న్యాయస్థానాలలో మంత్రి శ్రీ సి ఆర్ పట్టాభిరామన్ నేడు కమిషన్ లోక్ సభలో చెప్పారు.

పోలింగు తేదీలు ఆదివారాలలోనిర్ణయించవలసినదిగా శ్రీ ఎస్.ఎం జైన్ చేసిన సూచనను ఎన్నికల సంఘానికి అందచేయడానికై శ్రీ పట్టాభిరామన్ అంగీకరించారు.

సాయుధ నాగా విద్రోహుల అక్రమప్రవేశం

షిలాంగ్, మే 17 (పి.టి.ఐ)

అస్సామ్ తూర్పుపాకిస్తాన్ సరిహద్దులలోని గోవిందపూర్ ప్రాంతంలోకి బాగా సాయుధ దుండగులు రెండు ముఠాలుగా ప్రవేశించినట్టు నిన్నరాత్రి అధికారికంగా చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

మొన్న ఉదయం పది మంది బాగా విద్రోహులు పాకిస్తాన్ నుండి వచ్చి అక్కడి భూములు తిమునసి. అందులో వ్యవసాయం చేయవద్దని గ్రామస్తులను బెదిరించి తిరిగి వెళ్ళిపోయారు.

రెండవ ముఠా సాయంత్రం పూట గోవిందపూర్ ప్రాంతంలోకి చొచ్చుకు రాగా మన సైనికులు తరిమివేశారు.

అలీనదేశాల శిఖరాగ్ర సమావేశంపై స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 17 (యు ఎస్ ఐ)

శిఖరాగ్ర సమావేశం గురించి ఇండియా, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా దేశాల మధ్య దౌత్యస్థాయిలో జరిగిన సంప్రదింపులు జరుగుతున్నవని విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు శ్రీ యశ్ పాల్ సింగ్ "జాలీ అబ్జర్వర్" తీర్మానానికి సమాధానమిచ్చిన సందర్భంలో శ్రీ స్వరణ్ సింగ్ పైవిధంగా అన్నారు.

శిఖరాగ్ర సమావేశంవల్లఎవరికి ఉపయోగం ఉంటుందని భావిస్తున్నట్టు మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు.

అలీనరాగ్ర సభలో ఏ యే అంశాలపై చర్చలు జరిపాలనే విషయం ఇంకా నిర్ణయం కాలేదనీ. అయితే కైరో, పాకిస్తాన్‌లకు మనకుకల వివాదాలు మాత్రం ప్రస్తావనకురావని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

యుగోస్లావియా అల్జీరియా రిపబ్లిక్ అధ్యక్షులకు విలయితే ఆ సమావేశాన్ని ఇక్కడే జరపాలని భావిస్తున్నామని ఆయన చెప్పారు.

భారత అమెరికా సంస్థ ప్రతిపాదనపై ఎఐసిసికి అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, మే 17 పిటిఐ

బొంబాయి ఎ.ఐ.సి.సి సమావేశంలో పరిశీలనకు నోటీసు ఇచ్చిన అనధికార తీర్మానాల పై జరిగిన వోటింగ్‌లో, భారత-అమెరికా విద్యా సంస్థ ఏర్పాటు ప్రతిపాదనపై చర్చ జరగాలని కోరుతున్న తీర్మానానికి మూడవ స్థానం లభించింది

శ్రీమతి రేణుబాలా మరి 12 మంది సభ్యులు కలసి ఈ తీర్మానానికి నోటీసు ఇచ్చారు

తూర్పు పాకిస్తాన్‌కు ఆనుకొని ఉన్న రాష్ట్రాలలోకి భారీ సంఖ్యలో పాకిస్తానీయుల అక్రమ ప్రవేశం దృష్ట్యా జరిపాదులలో ప్రత్యేక ఏర్పాట్లు జాగ్రత్తను రక్షణ శాఖకు అప్పగించాలని సూచిస్తున్నట్టు తీర్మానానికి వోటింగ్‌లో ప్రథమ స్థానం లభించినది శ్రీ ఎల్ పి సుహేన్ ఈ తీర్మానానికి నోటీసు ఇచ్చారు

బంగారం కంట్రోలును రద్దు చేయాలని కోరుతూ శ్రీమతి జాన్ కేశ్వరిపిన్హా నోటీసు ఇచ్చిన తీర్మానానికి అరవస్థానం లభించినది:

ఎరువుల విధానంపై రెండు తీర్మానాలు వచ్చాయి. దేశం అవసరాలకు తగినంత మొత్తంలో ఎరువులను ఉత్పత్తి జరిగేట్టు పరిస్థితి దృష్ట్యా, ఎరువుల ఫ్యాక్టరీల నిర్వహణపై దర్యాప్తు జరపడానికి గాను నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీమతి జాన్ కేశ్వరిపిన్హా ఒక తీర్మానంద్వారా కోరుతున్నారు. శ్రీ ఆర్. నాగన్న కోరుతూ నోటీసు ఇచ్చిన రెండవ తీర్మానంలో ఎరువుల ధరలను తగ్గించాలని విజ్ఞప్తి చేసారు.

కేంద్ర ఎన్నికల సంఘంలో కనీసం మూడవ వంతు సభ్యులు వర్కింగ్ కమిటీలో సభ్యత్వం లేనివారు ఉండే విధంగా కాంగ్రెస్ నియమావళిని సవరించాలని కోరుతూ శ్రీ శ్యామ నందన్ మిశ్రా నోటీసు ఇచ్చిన తీర్మానానికి 7వ స్థానం లభించినది.

ఆకాశవాణి గురువారం 19-5-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ 6-00 వందే మాతరం కార్యక్రమవివరణ 6-10 భక్తి రంజని: (విజయవాడ నుండి రిలే) 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 మాతృముక్తావళి 6-50 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వరకు 7-45 గేయమాలిక 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వరకు 9-00 బాలావరణ మాచన ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణమాచన 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చమన్ లాల్: మెండోలిన్ డువో 2-30 ప్రసార సమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడవరకు 5-50 విజయవాడవరకు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ నుండి మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తువాళ్ళ: 6-30 వ్యావసాయిక విషయాలు ప్రసంగం 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు. విరామసంగీతం 7-30 చతురంగం (విజయవాడనుండి రిలే) 7-45 రాగం, తానం పల్లవి (విజయవాడనుండి రిలే) 8-40 డి.ఆర్ పార్వతి కర్: స్వరమండలి 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 కె. వటరాజన్ 10-00 శాస్త్రీయసంగీత 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 బాలావరణ మాచన జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా 6-30 నుండి రా 9-30 వరకు

89.42 మీ (3355 కిలోహెర్జ్)

(హైదరాబాదు మాత్రమే)

ఉ 5-00 హైదరాబాదు ఎ వరకు 45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్జ్)

(హైదరాబాదు ఎ వరకు 9-00 బాలావరణ మాచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

మ 12-30 హైదరాబాద్ ఎ వరకు 1-00 శ్రీ. నటరాజన్ 1-30 హైదరాబాద్ ఎ వరకు 2-10 వాద్యసంగీతం 2-20 హైదరాబాద్ ఎ వరకు 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా 5-30 హైదరాబాదు ఎ వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరకు 7-30 హైదరాబాదు ఎ వరకు 10-35 బాలావరణ మాచన జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ 6-00 వందే మాతరం, తులో దయం ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని: రామదాస్ కీర్తనలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృముక్తావళి 6-50 వాద్యసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రయాగ లక్ష్మీకాంతమ్మ 7-45 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం) 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఎన్. పి హెచ్. కృష్ణమాచార్యులు వయోలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 ప్రయాగలక్ష్మీకాంతమ్మ 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ మాచన ప్రసార సమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 (గామలక్ష్మి 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తువాళ్ళ: 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 7-30 చతురంగం రూపకం 7-45 రాగం, తానం, పల్లవి; ఎన్.సి.వి జగన్నాథాచార్యులు 8-40 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లంలో వార్తలు 9-30 వెలిది మల్లారావు: వేణువు డి. పాండురంగరాజు: వయోలిన్ కె. హనుమంతరావు: మృదంగం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన. ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry

కనిపించుటలేదు

చి॥ రామచంద్రమునకు నీ తండ్రి - నీవు వెళ్ళిపోయినప్పటను డి నీ తల్లి అన్నము నిద్రమాని బతి శేస్తిలో లేదు. జాపున నీవు ఎచటఉన్నా రాగలవు. డబ్బులేకున్న నీ ఉన్న అడ్రసు తెలుపిన డబ్బు పంపగలము. నిన్న నేమ గాపు. తల్లి గాని, కుటుంబము, దయ వక్షన్ నీతల్లిపై దయఉంచి రాగలవు ఇట్లు

రాచర్ల వెంకటరాజయ్య
గంధీరావు పేట.
(R-3742)

నేడే చూడండి!

నవరాత్రి

బసంత్ - హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
3 ఆటలు 2-30, 6-00, 9-30
రామ పిక్చర్ పాలెస్
వరంగల్ నిజామాబాద్
—నవయుగ

రూపాయి విలువపై ఏదేశమూ ఒత్తిడి చేయడం లేదు

ఆర్థికమంత్రి చౌదరి స్పష్టీకరణ

కలకత్తా మే 17 (పి టి ఐ)

రూపాయి విలువ తగ్గింపును గురించి తాను ఎప్పుడూ ఎవరితోనూ మాట్లాడలేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కనీంద్ర చౌదరి నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

కొన్ని అమెరికన్ పత్రికలు అమెరికా ప్రభుత్వానికి ఈ సూచన చేస్తున్నాయనీ. అంతేగాని మనలను ఎవరూ ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని ఆయన ఇక్కడి పత్రికా గోష్ఠిలో వివరించారు.

కరెన్సీ విలువలను గురించి ఏదేశానికి ఆదేశమే నిర్ణయం గైకొంటుందని పరాయి దేశాలవారు కరెన్సీవిలువలను గురించి సలహాలు ఇస్తే ఎవరో వహించరనీ శ్రీ చౌదరి అన్నారు.

మిజో విద్రోహుల నిర్బంధంలోని 39 మంది విడుదల

షిలాంగ్, మే 16 (యు ఎస్ ఐ)

గతమార్చిలో మిజోవిద్రోహులు (తూర్పు పాకిస్తాన్‌లో) నిర్బంధించిన లంగ్లేత ఎస్.పి హ్రీ ఆర్.వి విశ్రాంతో సహా 39 మందిని నిన్న విడుదల చేసినట్టు నేడు ఇక్కడ అధికార ప్రకటన వెలువడింది. శ్రీ విశ్రాంతో వైర్లెస్ ద్వారా అస్సాం రైఫిల్ దళాలకు పంపిన సందేశంలో విడుదలైన వారు మిజోజిల్లా దక్షిణ ప్రాంతాలలోని లాంగ్టలై జిల్లాలో అక్కడి అస్సాం రైఫిల్ దళాలకు కలుసుకొన్నట్టు తెలిపారని ప్రకటన పేర్కొన్నది.

పాకిస్తాన్ కు అదనపు సైనికులు

పాకిస్తాన్ సరిహద్దులలో ఉద్రిక్తత

న్యూఢిల్లీ, మే 17 (పి టి ఐ)

పాకిస్తాన్ సరిహద్దులలో ఉద్రిక్తత పెరగడంతో పాకిస్తాన్ కు అదనపు సైనికులు తరలించినట్టు రక్షణమంత్రిత్వశాఖ ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్ సరిహద్దులలో ఉద్రిక్తత పెరగడం గురించి ఆయన వివరించలేదు. పాకిస్తాన్ సరిహద్దులలో ఇటీవల ఎక్కడ ఎక్కడ ఎంత మేరకు సైనికులను తరలించారు అనే విషయం కూడా ఆయన వివరించలేదు.

పాకిస్తాన్ సరిహద్దులలో ఇటీవల ఎక్కడ ఎక్కడ ఎంత మేరకు సైనికులను తరలించారు అనే విషయం కూడా ఆయన వివరించలేదు.

రాలీఫాన్‌కు మీరు ఎంత ఎక్కువ ధర ఇస్తారో దాని కంటే ఇది మీకు ఎంతో ఎక్కువ విలువైనది – ఎందుచేత ?



దానికి ఒకే జవాబు – దాని పని !

వికోణము వద్దనైనా ఆనిలేట్ అవుతుంది
రాలీఫాన్ ఏకోణము వద్దనైనా సైకి, క్రిందికి—ఆనిలేట్ అవుతుంది. అది గది అంతటా చల్లని, హాయికరమైన గాలిని మీకు ఇచ్చును.

చాలా ఎక్కువ గాలి నిస్తుంది
రాలీఫాన్‌కు చక్కగా బ్యాలెన్స్ చేయబడిన స్టైర్ఫ్ కలవు కాబట్టి, ఎక్కువగా గాలి నిస్తుంది—అది గదిలోని వారందరికి చల్లగా, హాయిగా నుంచుకుంది.

ఎంతో నిశ్శబ్దంగా తిరుగుతుంది
రాలీఫాన్, ఎవరికి వినబడకుండా రహస్యం చెప్పినట్లు, తిరిగి మిమ్మల్ని చల్లగా నుంచుతుంది, సమర్థతతో పని చేయును.

వాడుటకు సురక్షితమైనది
రాలీఫాన్‌కు గల దగ్గరగా అల్లబడిన జాలీ అందముగా, సురక్షితంగా నుండును.

రాలీఫాన్ మీద కలిసమైన అనేక పరీక్షలు చేయుట వలన, ఇది ఈ రోజున మార్కెట్‌లో అత్యాధునికమైన, నమ్మకమగు ఫాన్‌గా వుంది.

ఇది కూడా లభించును: అందమైన పెడెస్టల్ రాలీఫాన్ మరియు ఎక్స్‌హాస్ట్ ఫాన్.

రాలీఫాన్‌లను గురించి ఉపయోగమైన, ఆకర్షణగల రంగు చిత్రముల కొరకు ఈ కూపన్‌ను నింపి పోస్ట్ ద్వారా రాలీస్ ఇండియా లిమిటెడ్, 21, కెనెడీ స్ట్రీట్, బొంబాయి-1 కు పంపండి.

పేరు _____

ఎడ్రెస్ _____

_____

విశ్వాసమందలి లోపములకు, ప్రతీ రాలీఫాన్‌కు 2 సంవత్సరముల గ్యారంటీ అమ్మబడుతుందని జ్ఞాపకముంచుకోండి.

చల్లని, హాయికరమైన గాలి కొరకు
రాలీఫాన్
రాలీ గ్రూప్ యొక్క ఉత్పత్తి

ఆంధ్ర ప్రదేశ్‌లో పంపిణీదారులు:
బెల్టె ఇంజనీరింగ్ కంపెనీ, 144 శాస్త్రిరోడ్, సికింద్రాబాద్. ఫోన్ : 72488.